# వ్యాపారం!

టౌన్ ప్రక్కనే గల పదెకరాల వ్యవసహాయ భూమిని ఓ నలుగురు కలిసి ప్లాట్స్ చేసి అమ్మితే జనం విరగబడి .కొని యిల్లను నిర్మించుకొన్నారు.

రోడ్లుగానీ, నీటిసౌకర్యంగానీ యింకా రాలేదు.

ఎంతో ప్రయత్నం మీద ఎంతో కొంత ఖర్చు పెడితేగాని ఆమాత్రం కరెంటు సౌకర్యం మాత్రం వొచ్చింది.

ఆ వాడకు నీటి సౌకర్యం రావాలంటే పక్కనే కిలోమీటర్ దూరం నుండి పాతనగరంలోకి వెళ్లె మెయిన్‌లైన్ నుండి కొత్త పేటలోకి మరో లైను వేసుకురావాలి.

ఆ తర్వాత కొత్తపేట నలువైపుల నీరు అందించడంకోసం ప్లన్ గుర్తులో మరి రెండు డిస్ట్రిబ్యూషన్ లైన్స్ వేసితేగాని జనం వాటినుండి తమ తమ యిల్లలోకి పైప్‌ల ద్వారనేరుగా నీరు తీసుకో వచ్చు.

మున్సిపల్ ఎన్నికలు రానేవచ్చినవి. ఆ వార్డునుండి రాజకీయ పార్టీలు రెండు ఇద్దరు క్యాండిడేట్స్‌ను నిలుచోబెట్టగా ఒద్దరు ఇండిపెండెంట్‌గ కూడా నిలుచున్నారు.

ప్రచారం ముమ్మరంగా నడుస్తోంది. తమ తమ ఉద్దేశాలనుతమ పార్టీ పెద్దల ఉపన్యాసాలను కేసెట్‌ల ద్వారా వినిపిస్తూవున్నారు. పట్టణమంతా సందడిగా వుంది. ఓటరు ఎటు తేల్చుకోలేక కంగారెత్తి పోతున్నాడు.

ఆ రోజు రాత్రి కోత్తపేట మద్యలోని విశాలమైన స్థలంలో ఓ బైరంగసభ పెట్టారు.

నిల్చున్న అభ్యర్థులందరు తమ తమ పరిచయాలను చేసుకుంటు తాము ఎన్నికైతే ఏమేమి చేయనున్నారో ఒక్కొక్కరే చెపుతూ వున్నారు. ఆ తర్వాత వార్డ్‌లోని కొందరు పెద్దమనుషులు మాట్లాడారు. వారు గత చరిత్రను ముందు పెడుతు రాబోవుకాలంలో వీరూ ఏమిచేయరు. ఈ ఎన్నికలప్పుడు ఇలా మాట్లాడుతారు అంతే అని తేల్చారు. "అవన్నీ పోనియండి ఈసారి ఈ వార్డునుండి గెలవాలనుకున్న వ్యక్తి మా పేటకు మంచినీటి సౌకర్యం కలిపిస్తే చాలు, మా అందరి ఓట్లు వారికే. అతన్ని తప్పక గెలిపిస్తాం" అంటు యువకులు ఓ షరతును పెట్టగ దానికి మద్దతుగా అక్కడి ఓటర్లు అందరు సరేనన్నారు.

గెలిపించని పక్షంలో ఆ పైప్‌లైన్ వేసిన ఖర్చు, యింటి యింటికి వసూలుచేసి ఇస్తామన్నారు.

అయితే అక్కడ పైప్‌లైన్ వేయించడానికి యిండిపెండెంట్ అభ్యర్థి రైస్‌మిల్ ఓనరు రంగారావు ఒప్పుకోగ ఆ మేరకు కాగితాలూ రాసుకున్నారు. మరునాడే పని ప్రారంభమై పదిహేను రోజుల్లో పూర్తి అయింది.

ఆ తర్వాత నాలుగోరోజు ఎన్నికలు జరిగాయి. కొత్తపేట జనం యిండిపెండెంట్ అభ్యర్థి రంగారావును గెలిపించారు.

పెద్ద రాజకీయ పార్టీలోని వ్యక్తుల వ్యక్తిగత కక్షలవల్ల, గ్రూపుల ఎల్ల నైతేనేమి రంగారావుగారు వేసిన చిన్నగాలానికి పెద్దచేప పడింది. రైస్‌మిల్ కొన్నాళ్ళలో ఫార్ బాయిల్డ్ అయినట్టు కౌన్సిలర్ చైర్‌మెన్ అయ్యాడు, అందరు అభినందించగ తాను సంతోషించాడు.

అందరికంటే కొత్తపేట జనానికి వాళ్ళు కోరిన మేలు అన్నీ చేసి పెడుతునే వున్నాడు చేర్‌మెన్.

* *

ఆ రోజు రాష్ట్ర పురపాలక సంఘా మంత్రిగారు కొత్తపేట లైసెన్సు నీరు ఒదులుతారు.

ఆ సభకు చేర్‌మెన్‌గారే అధ్యక్షులు. తొలిపలుకులు జరిగాయి. ఆ ప్రాంతపు ప్రజలకు చేతులు జోడించి నమస్కారాలు చేసే టప్పుడు ఆయన మెడకు ఓ బరువైన పూలదండ పడింది. చప్పట్లు మారుమ్రోగాయి. "అభివృద్ధిలోకి వస్తావు, రావాలి" అంటు మంత్రి గారి ఆశీర్వాదాలతో సభ ముగిసింది.

మరునాడు కొత్తపేట జనం నల్లాకనెక్షన్ల దరఖాస్తు ఫారాల కోసం మున్సిపల్ ఆఫీసులో కిక్కిరిసి పోయారు.

కమీషనర్ కసురుకున్నాడు.

గుమస్తా గుడ్లురిముడు.

చేర్మెన్ చిరునవ్వు నవ్వుతూ కార్యకర్తలను తన చుట్టూరా కూర్చోబెట్టుకుని సాదకబాధకాలు చెప్పుకున్నాడు. వేడికి వేడి విరుగుడైనట్టు చేర్మెన్ తెప్పించిన వేడి వేడి టీ తాగుకుంటు తమకోపాన్ని కాస్తా అణుచుకున్నారు.

రాత్రి కొత్తపేట మనుషులకు చేర్మెన్ నుండి పిలుపొచ్చింది. చదువుకున్న వారికి చదువుకోని వారికి అందరికి మున్సిపల్ డాగ్ బంగ్లాలో విస్కీని పంచారు. ఉదయం పులుల్లా వున్న వాళ్ళు పార్టీ కొచ్చి పోయేటప్పుడు పిల్లుల్లా అయ్యారు.

తెల్లారి మున్సిపల్ గుమస్తా వొచ్చిన వాళ్ళందర్కి నల్లా కనెక్షన్ సంబంధించిన ఫారాలను యిస్తున్నాడు. కొందరు తిడుతూ, మరికొందరు మౌనంగా, మరికొందరు మళ్ళీ ఎలక్షన్లు రానీ, అనిరక రకాలుగ గునుగుతూ వెల చెల్లిస్తూ రసీదు లేకుండానే, ఫారాలను తీసుకొని పోతున్నారు.

ఓ సారి మా వాడలోని ఓ యింట్లో రాత్రి దొంగలు పడితే తెల్లారేవరకు వూరంతా తెలిసిపోయినట్టు, ఒక్కొక్క ఫారమ్కు వేయి రూపాయలని ఆ సాయంత్రానికే ఆ పట్టణంతా తెలిసి పోయింది.